TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 53 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.16.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## వీధి దీపాల నిర్వహణ బాధ్యత సర్పంచులకే..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఎల్‌ఈడీ వీధి దీపాలపై రాష్ట్రమంతటా పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్పగించాలని సూచించారు. గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎల్‌ఈడీ లైట్లను అమర్చటంతో పాటు వాటిని సమర్థంగా నిర్వహించే నిర్వహణ అధికారం గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(సీసీసీ)లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఎల్‌ఈడీ లైట్లు వెలుగుతున్నాయా? లేదా? లేకపోతే కొత్తగా ఎన్ని అవసర మున్నాయో పక్కాగా అంచనా వేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ప్రతీ పోల్‌నూ సర్వే చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాత్రి పూట ఎల్‌ఈడీ లైట్లు పని చేయటంతోపాటు పగటిపూట దుర్వినియోగం కాకుండా ఉండేందుకు పక్కగా పర్యవేక్షణ చేయాలనీ, అన్ని గ్రామాల ఎల్‌ఈడీ డ్యాష్ బోర్డులను మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌కు ఈ బాధ్యతలు అప్పగించాలన్నారు.




రాష్ట్రంలోని అన్ని గ్రామాల పరిధిలో 16.16 లక్షల ఎల్‌ఈడీ లైట్లున్నాయని, వరంగల్, నల్గొండ, జనగాం, నారాయణపేట జిల్లాల్లో ఎల్‌ఈడీ లైట్ల కాంట్రాక్టు ఏజెన్సీ అధ్వర్యంలో ఉందని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. అన్ని గ్రామాల్లో సర్పంచులకే వీటిని అప్పగిస్తే.. లైట్ల నిర్వహణ, విద్యుత్తు దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయాలు సమావేశంలో వ్యక్తమయ్యాయి. కాగా జీహెచ్ఎంసీ పరిధిలో 5.50 లక్షల ఎల్‌ఈడీ లైట్లు ఉన్నాయని, అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ సిటీని కూడా కలిపితే మొత్తం 7.50 లక్షల లైట్లు అవసరమవుతాయని మున్సిపల్ శాఖ సీఎంకు నివేదించింది. గతంలో ఉన్న ఏజెన్సీ కాంట్రాక్టు ముగియటంతో ఇప్పుడు చాలాచోట్ల లైట్లు వెలగటం లేదని, నిర్వహణ కూడా సరిగా జరగలేదని అధికారులు తెలిపారు. కోర్ అర్బన్ సిటీ పరిధిలో జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా చేరిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఎల్‌ఈడీ లైట్ల అవసరాన్ని అంచనా వేయాలని సీఎం%ొ% వారిని ఆదేశించారు. ఎల్‌ఈడీ లైట్ల ఏర్పాటు, నిర్వహణకు కొత్తగా టెండర్లు పిలవాలని కోరారు. వాటి తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించాలనీ, ఏడేండ్ల పాటు నిర్వహణ బాధ్యతలు వాటికే అప్పగించాలని సూచించారు. నిర్వహణ పక్కగా ఉండేందుకు వీలుగా టెండర్ నిబంధనలను రూపొందించుకోవాలని ఆదేశించారు.

ఎల్‌ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్స్ ల ఏర్పాటు, నిరంతరం అవి పనిచేస్తున్నాయా? లేదా? ఏయే ప్రాంతాల్లో ఇబ్బందులున్నాయో తెలుసుకునేందుకు ప్రత్యేకంగా వ్యవస్థ ఉండాలని సీఎం అన్నారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సూచించారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాలకు ప్రతి నెలా రూ.8 కోట్ల కరెంటు బిల్లు చెల్లించాల్సి వస్తోందనీ, విద్యుత్తును ఆదా చేసేందుకు వీలుగా సోలార్ పవర్‌ను వినియోగించే అంశాన్ని, అందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. కోర్ అర్బన్ సిటీ ఏరియాతో పాటు ఔటర్ అవతల ఉన్న మున్సిపాలిటీల్లోనూ ఎల్‌ఈడీ లైట్ల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలతో పాటు కొన్ని మున్సిపాలిటీల్లో కొత్త గ్రామాల విలీనం, గ్రామాల మార్పులు చేర్పులు జరిగాయని అన్నారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఎల్‌ఈడీ లైట్ల అవసరాన్ని అంచనా వేయాలని సూచించారు. కోర్ అర్బన్ సిటీతో పాటు మున్సిపాలిటీల్లో ఎల్‌ఈడీ లైట్లకు కూడా టెండర్లు పిలవాలని ఆయన ఆదేశించారు. సమీక్షా సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయితీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీజన పాల్గొన్నారు.

## చర్చలు సఫలం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని ప్రయివేటు కాలేజీ యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు సంబంధించి తక్షణమే రూ.600 కోట్లు విడుదలకు ప్రభుత్వం అంగీకరించడంతో నిరవధిక బంద్‌ను విరమిస్తున్నట్టు కాలేజీ యాజమాన్యాలు ప్రకటించాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలంటూ సోమవారం నుంచి కాలేజీ యాజమాన్యాలు నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం అర్ధరాత్రి వరకు చర్చలు జరిపారు. సోమవారం సాయంత్రం కూడా కొనసాగాయి. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ టోకెన్లకు సంబంధించిన నిధుల్లో రూ.600 కోట్లు త్వరితగతిన విడుదల చేయాలని నిర్ణయించామని చెప్పారు. మిగతా బకాయిలు ప్రతినెలా చెల్లిస్తామని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ హేతుబద్ధీకరణకు సంబంధించి ఉన్నతాధికారులు, కాలేజీ యాజమాన్యాలతో కలిపి కమిటీ వేయాలని నిర్ణయించామన్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావును ఆదేశించామని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత ఉన్న అంశమని అన్నారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి అనేక మంది మధ్యతరగతి కుటుంబాలు, పేదలు, బలహీనవర్గాల పిల్లలు చదువుతున్నారని వివరించారు.

ఆర్థిక పరమైన భారం వారిపై పడకుండా చదివించాలనే ఆలోచనతో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. అంతే చిత్తశుద్ధితో ఇప్పుడు ఈ ప్రభుత్వం దాన్ని కొనసాగిస్తుందన్నారు. ఆ దిశగానే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం ముందుకుపోతున్నదని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలం ఫీజురీయింబర్స్‌మెంట్ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు. కొన్నేండ్లు ఫీజు బకాయిలను చెల్లించలేదని అన్నారు. ఆ భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందన్నారు. రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసిందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ సమస్యలను పరిష్కారం చేస్తూ ముందుకు పోతున్నామని వివరించారు. రాష్ట్రంలో ప్రయివేటు కాలేజీ యాజమాన్యాల సమస్యలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని నిర్ణయించామన్నారు. ప్రభుత్వానికి భారమైనా పరిష్కరిస్తామని చెప్పారు. కాలేజీల బంద్‌ను విరమించడానికి ముందుకొచ్చినందుకు యాజమాన్యాలకు ఆయన ధన్యవాదాలు ప్రకటించారు. విద్యాపరమైన అంశాలకు ఈ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందుకోసం అందరి సహాయ సహకారాలను అందించాలని కోరారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

దసరా ముందు శుభసూచకం : రమేష్‌బాబు

తమ సమస్యలు, కష్టాలను ఈ ప్రభుత్వం అర్థం చేసుకుందని ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఏటీహెచ్ఐ) చైర్మెన్ నిమ్మటూరి రమేష్‌బాబు అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్లో టోకెన్లు ఉన్న రూ.600 కోట్లు త్వరగా విడుదల చేయాలని నిర్ణయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పారు. దసరా ముందు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడంతో అధ్యాపకులు, ఇతర సిబ్బందికి శుభసూచకమని అన్నారు. తాము సోమవారం నుంచి తలపెట్టిన నిరవధిక బంద్‌ను విరమించుకుంటున్నామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వానికి భవిష్యత్తులోనూ సహాయ సహకారాలను అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డి శ్రీధర్‌బాబు, సీఎస్ కె రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసే, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, ఎఫ్ఏటీహెచ్ఐ సెక్రెటరీ జనరల్ కెఎస్ రవికుమార్, కోశాధికారి కె కృష్ణారావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె సునీల్‌కుమార్, ఇతర ప్రతినిధులు అల్జాపూర్ శ్రీనివాస్, తుమ్మ జైపాల్‌రెడ్డి, ఎస్ పరమేశ్వర్‌రెడ్డి, రేపాక ప్రదీప్‌రెడ్డి, గుర్రం నాగయ్య, కె రామదాస్, ముద్దసాని రమేష్‌రెడ్డి, పుల్లా రమేష్‌బాబు టీపీడీఎంఏ అధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మొత్తంగా స్టే విధించలేం

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: వక్ఫ్ సవరణ చట్టంలోని కొన్ని కీలక సెక్షన్లపై సుప్రీంకోర్టు తాత్కాలిక స్టే విధించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. కనీసం ఐదేళ్ల పాటు ఇస్లాం మతాన్ని ఆచరించిన వ్యక్తికి మాత్రమే ఆస్తిని వక్ఫ్‌గా చేయడానికి అవకాశం ఉంటుందన్న నిబంధన (సెక్షన్ 3)ని సుప్రీంకోర్టు నిలిపివేసింది. ఒక వ్యక్తి ఐదేళ్ల పాటు ముస్లిం మతాన్ని ఆచరించడమంటే వాటికి గల నియమనిబంధనలు, విధి విధానాలేమిటో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించేంత వరకు ఈ నిబంధనను నిలిపివేస్తున్నట్లు జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. సెక్షన్ 3తో పాటు 9, 14, 23, 36, 107, 108 సెక్షన్లను కూడా సుప్రీంకోర్టు నిలిపేసింది. అలాగే మరికొన్ని సెక్షన్లకు మాత్రం కొంత రక్షణ అవసరమని వ్యాఖ్యానించింది.వక్ఫ్, వక్ఫ్ వాటాదారుల హక్కులను జిల్లా కలెక్టర్ వంటి ప్రభుత్వ అధికారులు నిర్ణయించడానికి అనుమతించడమనేది అధికారాల విభజన సిద్ధాంతానికి విరుద్ధంగా వుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అలాగే వక్ఫ్ బోర్డులో ముస్లిం సభ్యుల సంఖ్య కచ్చితంగా మెజారిటీలోనే వుండాలని స్పష్టం చేసింది. బోర్డులో అత్యధికంగా ముగ్గురు లేదా నలుగురు ముస్లిమేతర సభ్యులు వుండొచ్చని సూచించింది. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ముస్లిం వ్యక్తే వుండటం మంచిదని అభిప్రాయపడింది.

నిలిపివేయబడిన నిబంధనలు

సెక్షన్ 3 (ఆర్) : ఆస్తిని వక్ఫ్‌కు దానం చేయాలంటే కనీసం 5 సంవత్సరాలు ఇస్లాం ఆచరించి ఉండాలన్న నిబంధన నిలిపివేయబడింది. ఎందుకంటే, దీన్ని అమలు చేయడానికి సరైన నియమాలు లేకపోతే అధికార దుర్వినియోగం జరిగే అవకాశం వుందని కోర్టు అభిప్రాయపడింది.

సెక్షన్ 2(సి): నియమిత అధికారి నివేదిక ఇచ్చే వరకు ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించరాదన్న నిబంధన కూడా నిలిపివేయబడింది. ఎందుకంటే ఆస్తి హక్కులపై కార్యనిర్వాహక అధికారి తీర్పు ఇవ్వలేరు.

సెక్షన్ 3 సి: రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసే అధికారం కలెక్టర్‌కు ఇవ్వడమనేది అధికారాల విభజనకు వ్యతిరేకం. అధికారులు తుది నివేదిక వచ్చే వరకు ఆస్తి హక్కులేవీ ప్రభావితం కావు.

ఇతర ముఖ్య నిబంధనలు

వక్ఫ్ బోర్డులో నలుగురి కంటే ఎక్కువ మంది ముస్లిమేతర సభ్యులు ఉండకూడదు. రాష్ట్ర స్థాయిలో ముగ్గురి కంటే ఎక్కువ ఉండరాదు.

వక్ఫ్ బోర్డు ఎక్స్-ఆఫీషియో అధికారి ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలి.

వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ముస్లిమేతర వ్యక్తిని సిఇఒగా నియమించే సవరణను మాత్రం నిలిపివేయలేదు.




తుది తీర్పు వచ్చే వరకు వక్ఫ్ ఆస్తుల హక్కులు, స్వాధీనం ప్రభావితం కావు

మొత్తంగా చట్టంపై స్టే విధించలేం : సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

1923 నుంచి వక్ఫ్ చట్టాల చరిత్రను పరిశీలించామని, మొత్తంగా చట్టాన్ని నిలిపివేయడానికి తగిన ఆధారాలు లేవని, అందువల్ల మొత్తంగా చట్టంపై స్టే విధించలేమని చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవారు తెలిపారు. చట్టసభలు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమనే భావనతోనే అత్యున్నత న్యాయస్థానం ఎల్లప్పుడూ వ్యవహరిస్తుందని, అత్యంత అరుదైన సందర్భాల్లో మాత్రమే సవాలు చేయబడిన చట్టం అమలుపై స్టే విధించాల్సి వస్తుందని గవారు నేతృత్వంలోని బెంచ్ వ్యాఖ్యానించింది. అంతిమంగా, వక్ఫ్ సవరణ చట్టం-2025 మొత్తంగా చెల్లుబాటు అవుతుంది. కానీ కొన్ని నిబంధనలకు చేసిన నిర్దిష్ట సవరణలపై స్టే విధించింది. వాటిల్లో 3, 9, 14, 23, 36, 104, 107, 108 సెక్షన్లు వున్నాయి. వాటి చట్టబద్ధతను, 1923 నాటి చట్టం చరిత్రను ప్రాధమికంగా పరిశీలించిన తర్వాతనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. సెక్షన్ 3(ఆర్), 2(సి), 3 (సి) వంటి వివాదాస్పద నిబంధనలు మాత్రం కేంద్రం తగిన నియమాలు లేదా ఒక యంత్రాంగాన్ని రూపొందించే వరకు అమలులో వుండవని, స్టే వర్తిస్తుందని స్పష్టం చేసింది. అటువంటి ఒక యంత్రాంగం లేకపోతే ఇటువంటి నిబంధనలు ఏకపక్షంగా అధికారాలను దర్వినియోగం చేయడానికి దారి తీస్తాయని చీఫ్ జస్టిస్ స్పష్టం చేశారు. మొత్తంగా చట్టంపై స్టే ఇవ్వడానికి తిరస్కరించడం వల్ల, అలాగే తీర్పులో చేసిన వ్యాఖ్యల వల్ల 2025 నాటి సవరణ చట్టాన్ని, దాని నిబంధనలన్నింటినీ సమగ్రంగా సవాలు చేయడానికి ఆయా పక్షాల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లబోదని కోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. కేంద్రం తీసుకువచ్చిన వక్ఫ్ (సవరణ) చట్టం-2025 అమలును పూర్తిగా నిలిపివేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో దాదాపు వందకి పైగా పిటిషన్లు దాఖలయ్యాయి. ముస్లింల ఆస్తులను లాగేసుకోవడానికికే ఈ సవరణలు ఉద్దేశించబడ్డాయంటూ ఆ పిటిషన్లు ఆరోపించాయి. అయితే వక్ఫ్ ఆస్తులు ఆక్రమణలకు గురి కాకుండా వుండేందుకే ఈ చర్యలని కేంద్రం కూడా వాదించింది.

## మేడారం అభివృద్ధిపై దుష్ప్రచారాన్ని మానుకోవాలి



ములుగు : అమృత్ తెలంగాణ: మేడారం జాతర పనులతో పాటు అభివృద్ధిపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. కొందరు స్వార్థ రాజకీయాల కోసం మేడారంపై ఇష్టం వచ్చినట్టు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా మేడారంలో జరిగే మహాజాతర నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆదివారం మంత్రి సీతక్క పరిశీలించారు. స్థానిక ఎస్పీ శబరీష్‌తో బైక్‌పై తిరుగుతూ పనులను, రహదారులను పర్యవేక్షించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వచ్చే ఏడాది జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నామని తెలిపారు. మేడారంలో గద్దెలు మారుస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సందర్శకులు ఇలాంటి దుష్ప్రచారాలను నమ్మొద్దని సూచించారు. ఆదివాసీ బిడ్డగా, వారి జీవితం తెలిసిన వ్యక్తిగా ఆదివాసీ సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుకుంటూ పనులు చేస్తున్నామని తెలిపారు. ఈ మహా మేడారం జాతరకు రూ.150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామని చెప్పారు. మేడారంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

## రూ.లక్షల కోట్ల టెండర్లకు డబ్బులెక్కడివి?

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఉద్యోగులకు డీఏ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చేందుకు డబ్బులేవంటున్న రేవంత్ సర్కార్‌కు రూ.లక్షల కోట్ల టెండర్లకు డబ్బులెక్కడున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రేవంత్ సర్కారు నిర్లక్ష్యంతో డిగ్రీ, పీజీ, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యాంసంస్థలు మూతపడే పరిస్థితి ఏర్పడి, 13 లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుంటే విద్యాశాఖ మంత్రిగా సీఎం ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీకి రూ.ఫ్యూచర్ సిటీకి 20వేల కోట్లు, మల్లన్నసాగర్ నుంచి మూసిలో గోదావరి నీళ్లు పోసేందుకు రూ.7,000 కోట్లు, జీహెచ్ఎంసీలో హై లెవెల్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు నిర్మించేందుకు రూ.7 వేల కోట్లు, ఫ్యూచర్ సిటీలో ఆరు లైన్ల రోడ్డు కోసం రూ.5 వేల కోట్లు, హెచ్ఎండిఏలో రూ.10 వేల కోట్లు, ఆర్ అండ్ బిలో రూ.16 వేల కోట్లు, గురుకులాలను గాలికి వదిలి రూ.25 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు టెండర్లు, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ రూ.4,400 కోట్లు, మూసీ సుందరీకిరణకు రూ.లక్ష యాభై వేల కోట్లు మొత్తం రూ.2.5 లక్షల కోట్ల టెండర్లను కమిషన్లు దండుకునేందుకు రేవంత్ రెడ్డి పిలుస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ 9 ఏళ్లలో కరోనా, ఆర్థిక మాంద్యం సమయంలోనూ రూ.20 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ చేసిందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో సగానికి సగం జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు బకాయిలు పేరుకు పోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి యాజమాన్యాలదైతే, సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజావాణి లో 105





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్వీకరించారు. ఈ సందర్భంగా 105 దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన వివిధ సమస్యల పై దరఖాస్తుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



ప్రజల నుండి ఆర్జీలు స్వీకరిస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పూర్తిగా పరిశీలించి వెంటనే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి అనంతరం అధికారులతో మాట్లాడిన కలెక్టర్, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వస్త్ నారి – స్వశక్తి పరివార్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మహిళలకు రక్తహీనత, బిపి, థైరాయిడ్, టిబి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి నిపుణ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యమని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు జరగనున్న పోషణ్ మా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రత్యేక పోషకాహార కార్యక్రమాలు నిర్వహించి ఎనీమియా ముక్త నిర్మల్ సాధించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ వందశాతం హాజరు కావాలన్నదే తమ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి హైదరాబాదు నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, నకిలీ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో చివరగా 2002 లో ఎస్ఐఆర్ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్ఐఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ, పర్యవేక్షకులు తగినంత మంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, ఎస్ఐఆర్ నిర్వహణపై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి అవగాహన కలిగేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎస్ఐఆర్ నిర్వహణకు ముందుగానే ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ వివరాలను 2025 ఎస్ఎస్ఆర్ డేటా తో సరిపోల్చాలన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భైంసా సబ్ కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన సామాజిక కార్యకర్తలు




భైంసా సబ్ కలెక్టర్ తో సామాజిక కార్యకర్తలు

నిర్మల్ జిల్లా భైంసా సెప్టెంబర్ 15 అమృత్ తెలంగాణ భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సాంకేత్ కుమార్ ను సామాజిక కార్యక్తలు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఒక మెమోరండం సమర్పించారు ముధోల్ నియోజకవర్గ పరిధిలో నర్సాపూర్ జి మండలంలోని పలు గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల ముందు ప్రచురించిన వార్డు వారీగా ఓటర్ లిస్టులో ఉన్న అవకతవకలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలవడక ముందే ఈ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జాదవ్ మోతిలాల్ పటేల్ సయ్యద్ కలీం పాల్గొన్నారు

## తహసీల్దార్ కు వికలాంగుల సమస్యలపై వినతి పత్రం అందజేసిన జనసేన నిర్మల్ జిల్లా నాయకులు




వికలాంగుల సమస్యలపై భైంసా తాసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న జనసేన నాయకులు




వికలాంగులతో ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయానికి వెళ్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా భైంసా సెప్టెంబర్15 అమృత్ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తాసిల్దార్ కు వినతి పత్రం వికలాంగుల పింఛను రూ 6000 పెంచాలి. 2) వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత,గీత, బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు రూ 4000 పెన్షన్ పెంచాలి. 3) ఇప్పటికే నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేయాలి. పై విషయమై తమతో మనవి చేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ 4000 నుండి రూ 6000/- పెంచుతామని, అలాగే వృద్ధులు వితంతువులు, బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ 2000/-నుండి రూ 4000/- పెంచుతామని హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారు. కానీ ముఖ్యమంత్రి పదవీ చేపట్టి 22 నెలలు గడిచినా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదు.ఇది ఘోరమైన మోసం.అంగవైకల్యం, నిస్సహాయ స్థితి, నిరాదరణ వల్ల ఇప్పటికే ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎదుర్కొంటున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల యొక్క దీన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరుతున్నాం.పక్క రాష్ట్ర మైన ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచి, సరైన సమయానికి పెన్షన్ ఇస్తున్నారు.తెలంగాణ లో పెన్షన్ పెరగక పోవడం వల్ల పెన్షన్ దారులు అన్యాయానికి గురవుతున్నారు.కాబట్టి వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు, వికలాంగుల సంఘం జిల్లా నాయకులు బురుగుల రాజు, భోజరెడ్డి, నర్సారెడ్డి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులు నందు, సంజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శించిన మోహనరావు పాటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మోహన్ రావు పటేల్,

నిర్మల్ జిల్లా బాసర సెప్టెంబర్ 15 అమృత్ తెలంగాణ బాసర మండలంలోని లాబ్ది గ్రామానికిలి చెందిన యోగిరాజ్ పాటిల్‌లి ఇటీవల మృతి చేందడం జరిగింది విషయం తెలుసుకున్న మోహన్ రావు పాటిల్, ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోంస్లే మోహన్ రావు పాటిల్,లి అ కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేయడం జరిగింది ఆదే విధంగా కుటుంబికులకు

ధైర్యంగా ఉండాలని కోరడం జరిగింది. ఆయన వెంట మాజీ ఎంపీపీ (ముధోల్) జాధవ సుభాష్ పాటిల్‌లి పాల్గొనడం జరిగింది.

## ప్లాస్టిక్ వాడకం నిషేధం. నిబంధనలు పాటించకపోతే దుకాణాలు సీజ్!



సింగిల్ యూస్ ప్లాస్టిక్ స్వాధీనం చేసుకుంటున్న మున్సిపల్ అధికారులు

కోరుట్ల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 15 కోరుట్లలో ప్లాస్టిక్ వాడకూడదు అని మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు, పట్టణంలోని టిఫిన్ సెంటర్లు, కిరాణా దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకుని, రూ. 3000 జరిమానాలు విధించారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, లేనియెడల దుకాణాలు సీజ్ చేస్తామని కమీషనర్ హెచ్చరించారు. వ్యాపార కార్యకలాపాల నుండి వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని, లేనిచో SWM-2019 చట్టం ప్రకారం జరిమానా విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కానుకగా తెలంగాణ రాష్ట్ర మహిళలకు నాణ్యమైన రెండు చీరలు అందజేయనున్న కాంగ్రెస్ ప్రభుత్వం



సాకుపెల్లి సురేందర్
సోషల్ మీడియా కో ఆర్డినేటర్
సారంగాపూర్ మండల్

నిర్మల్ జిల్లా సెప్టెంబర్ 15 అమృత్ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రము లోని మహిళా సంఘ ల్లో ఉన్న 60 లక్షల మంది మహిళలకు ఒక్కొక్కరికి 1600. రూపాయల విలువ గల రెండు చీరలను బతుకమ్మ కానుకగా ఈ సంవత్సరం నుంచి అందించడానికి ఏర్పాట్లు చేస్తుంది. సోమవారం రోజున సారంగాపూర్ మండల కేంద్రం లో సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఆడ బిడ్డల పట్ల చూపిస్తున్న ప్రేమకు, ఆత్మ గౌరవ నికి ఇది నిదర్శనమని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పై తెలంగాణ ఆడ బిడ్డ ల ఆశీర్వాదం ఎల్లపుడు ఉండాలనీ కోరారు.

## సీనియర్ జర్నలిస్టు ను పరామర్శించిన మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు.



అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 15: సీనియర్ జర్నలిస్టు నారాయణను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు. కోరుట్ల సూర్య రిపోర్టర్ సీనియర్ జర్నలిస్ట్ గోరుమంతల నారాయణను. సోమవారం పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన టియూ డబ్ల్యూజే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్,మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ. కోరుట్ల సూర్య రిపోర్టర్ గోరుమంతల నారాయణ గత రెండు నెలల క్రితం అనారోగ్యానికి గురికాగా ఆయనకు డాక్టర్ లు సర్జరీ చేసి ఒక కాలు తొలగించారన్నారు. విషయం తెలుసుకున్న మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులం ఆయన కలసి ఆయనకు జరిగిన సర్జరీ గురించి తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందించమన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులతోపాటు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్,గౌరవ సలహాదారు దాసం కిషన్, ఉపాధ్యక్షులు జంగం విజయ్,సాజిద్ పాష,ఆగ సురేష్,కుర్ర రాజేందర్, మహేందర్ తదితరులు న్నారు.

## ఐరన్ రాడ్ల దొంగ అరెస్టు..

నవీపేట్ : అమృత్ తెలంగాణ బాసర్ – యంచ బ్రిడ్జి నిర్మిస్తున్న అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ కు సంబంధించిన ఐరన్ స్టీల్ రాడ్లను దొంగలించిన యంచ గ్రామానికి చెందిన ఫిరాజిని అరెస్టు చేసి రెండు టన్నుల ఐరన్ రాడ్లను, దొంగతనానికి ఉపయోగించిన ట్రాక్టర్ ను రికవరీ చేసినట్లు ఎస్సై తిరుపతి సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత రెండు రోజుల క్రితం అనూష ప్రాజెక్టుకు చెందిన ఐరన్ రాడ్లు దొంగతనానికి గురి కావడంతో ప్రాజెక్టు మేనేజర్ కమ్మర పార్థసారథి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా .. యంచ గ్రామానికి చెందిన ఫిరాజీ దొంగతనానికి పాల్పడినట్లు తేలడంతో దొంగతనానికి ఉపయోగించిన ట్రాక్టర్ తో పాటు రెండు టన్నుల ఐరన్ రాడ్లను రికవరీ చేసినట్లు తెలిపారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టి, జెఏసీ సదస్సు

మక్లూర్ :అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలోనీ ఎస్ ఆర్ గార్డెన్ పక్షాన హాల్ లో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆవిర్భావ సదస్సు ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జేఏసీ కన్వీనర్ కోటగిరి రామ గౌడ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గౌరవ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో మార్చి 31న హైదరాబాద్ కేంద్రంగా జేఏసీ ని ఆవిర్భావం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆగస్టు 5వ తేదీన జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున ఆవిర్భావ సభ నిర్వహించడం జరిగింది. దానికి కొనసాగింపుగా ఈరోజు మాక్లూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తూ 90 శాతం మందికి రాజ్యాధికారమే లక్ష్యంగా రెడ్డి వెలమ కమ్మ రాజ్యాన్ని కూలగొట్టి 90 శాతం మంది బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాన్ని రాష్ట్రంలో నిర్మిస్తాం దానికి గ్రామ గ్రామాన బీసీ ఎస్సీ ఎస్టీల అవగాహన సమావేశాలు నిర్వహిస్తాం. స్థానిక ఎన్నికల్లో లక్ష్యంగా రాష్ట్రంలో పోరాటం చేసి రాజ్యాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# గోదురు శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడికి ఎంపీ నిధులు మంజూరు



ప్రొసీడింగ్ పత్రాన్ని దేవాలయ కమిటీ సభ్యులకు అందిస్తున్న జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 15 నిజామాబాదు ఎంపీ అర్వింద్ ధర్మపురి గారి నిదుల నుండి గోధుర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గుడికి 2 లక్షల రూపాయల నిదుల ప్రొసీడింగ్ పత్రని దేవాలయం కమిటీ సభ్యులకు అధించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నిజామాబాదు ఎంపీ అర్వింద్ ధర్మపురి గారి నిదుల నుండి జిల్లా మొత్తం లో చాలా గ్రామలకు నిధులు మంజూరు చేసాడని జిల్లా పరిషత్ చైర్మెన్ బీజేపీ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి వాడేపల్లి శ్రీనివాసన్, మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి, జిల్లా నాయకులు తెగేల శ్రీధర్ రెడ్డి, బండి గోపాల్ మండల ప్రధాన కార్యదర్శులు సుంచురణధీర్, పంతంగి వెంకటేష్ యాదవ్, మండల కోశాధికారి శేఖర్, బీజేవైఎం అధ్యక్షులు నవీన్ రెడ్డి, బూత్ అధ్యక్షులు రాజేందర్,రాజేష్, శ్రీనివాస్, మూర్తి, నాయకులు రాజేశని భూమా రెడ్డి,ప్రవీణ్, గణేష్,నారాయణ, మల్లేష్, చిన్న గంగారాం,దయానంద్, ప్రభాకర్, ఆలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంజనీర్స్ డే




కోరుట్ల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 15 పట్టణంలోని ఇస్తా హెూటల్ల లో నిర్వహించిన ఇంజనీర్స్ డే ని ఇంజనీర్లు అందరూ ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఇంజనీరింగ్ డే గురించి వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15న భారతదేశం జాతీయ ఇంజనీర్ల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఇది ప్రముఖ సివిల్ ఇంజనీర్, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తారనీ అన్నారు. ఇంజనీరింగ్ డే విశేషాలు ఇంజినీర్లు దేశాభివృద్ధికి వెన్నెముకల్లా ఉండి, మౌలిక సదుపాయాలు, భవనాలు, డ్యామ్లు, బ్రిడ్జీలు, కంప్యూటర్లు, ఇతర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు ఆద్యులు అవుతున్నారనీ అన్నారు. దేశంలోని విద్యాసంస్థలు, కళాశాలలు, ఇంజనీరింగ్ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భార్గవి శర్మ, మహ్మద్ ఇర్ఫాన్ (అధ్యక్షుడు),మహ్మద్ నసీర్ ,మహ్మద్ ఇర్ఫాన్ .అజర్ ,మొహీద్, జాకీర్,రెహమాన్ యూజర్,జునైద్ తదితరులు పాల్గొన్నారు

# సైన్స్ సెమినార్ పాల్గొన్న టి యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లచ్చిరాం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత హిందీ పాఠశాలలో జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. 'క్వాంటం ఏజ్ బిగిన్స్ ఇట్స్ పొటెన్షియల్ అండ్ చాలెంజెస్' అనే అంశంపై నిర్వహించిన సెమినార్ కు పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చిరాం మాట్లాడుతూ సైన్స్ పై ఆసక్తి పెంచేందుకు సెమినార్లు ఉపయోగపడతాయని, తెలిపారు విద్యార్థులు సైన్స్ కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభను చాటాలని కోరారు. లిటిల్ స్టార్ పాఠశాలకు చెందిన రసికేతన్ (ప్రథమ), లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు చెందిన సాయి తేజస్వి (ద్వితీయ) న్యూ అరుణోదయ పాఠశాలకు చెందిన ఆర్వి అగ్రవాల్ (తృతీయ) స్థానంలో నిలిచారు. ప్రథమ విజేత రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని జిల్లా సైన్స్ అధికారి ఆరె భాస్కర్ తెలిపారు. న్యాయ నిర్ణయితలుగా తిరుపతి , సంగీత వ్యవహరించారు. పాల్గొన్నారు

# ఘనంగా ఇంజినీర్స్ డే..

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకుని నిర్వహించే ఇంజనీర్స్ డే ను సోమవారం లయన్స్ క్లబ్ అశ్వారావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక టీవీఎస్ షోరూం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు,ప్రముఖ న్యాయవాది లక్కినేని నరేంద్రబాబు అధ్యక్షతన ఆయిల్ ఫెడ్ పామాయిల్ పరిశ్రమ మేనేజర్ ఎం.నాగబాబు,ఐబీ ఏఈఈ ఎల్. శ్రీనివాసరావు లను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ గా ఆయన సేవా స్ఫూర్తిని లయన్స్ క్లబ్ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్ యూ.ఎస్ ప్రకాష్ రావు,కంచర్ల రామారావు, కంచర్ల రమేష్,కోటగిరి మోహన్ రావు,లయన్స్ క్లబ్ సెక్రటరీ బలమూరి సూర్యారావు, జోనల్ చైర్ పర్సన్ లయన్ దూబగుంట్ల దుర్గారావు లు పాల్గొన్నారు.

# మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ కు "బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ" అధ్యక్షులు పరామర్శ



అమృత్ తెలంగాణ బైంసా న్యూస్ లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన మా అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు యం ఆంజనేయులు వాళ్ల మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకున్న ఆత్మీయులు లికాంగ్రెస్ పార్టీ ముదోల్ నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు శంకర్ చంద్రే దర్మోరలో ఆంజనేయులును పరామర్శించి అమ్మగారికి ఏమైందని ఎలా మరణించారు అని అడిగి తెలుసుకునీ.. దైర్యంగా ఉండాలని వారి సానుభూతిని తెలియజేశారు వారివెంట లిలోకేశ్వరం మాజీ ఎంపీపీ శ్రీ మామిడి నారాయణ రెడ్డి ,సాహెబ్ రావ్ ,శ్రీనివాస్ జాడే ,శరత్ తదిరులు ఉన్నారు

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం

జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# గ్రూప్ 2 నియామకాలు ఇంకెప్పుడు?

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ గ్రూప్ 1 తో సంబంధం లేకుండా గ్రూప్ 2 నియామకాలు పూర్తిచేయాలని సెలెక్ట్ అయిన అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. TGPSC 2022 లో గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేయగా 2024 డిసెంబర్ లో పరీక్ష నిర్వహించి 2025 మార్చి లో ఫలితాలు విడుదల చేసింది. పరీక్ష ఫలితాలు సకాలంలో ప్రకటించింది కానీ ఆ తర్వాత ప్రక్రియ నెమ్మదించింది. 1:1 లో సెలెక్ట్ అయిన అభ్యర్థులు గ్రూప్ 2 నియామకాలు పూర్తి చేయాలని ఇప్పటికీ ఎన్నో సార్లు TGPSC ని మరియు రాజకీయ ప్రముఖులను కలిసి ఎన్నో విజ్ఞప్తులు చేశారు, అయితే గ్రూప్ 1 మొదట పూర్తి చేస్తే గ్రూప్ 2 పోస్టులు బ్యాకలాగ్స్ లేకుండా భర్తీ చేసే అవకాశం ఉంటుందని ఇప్పటివరకు TGPSC నిరుద్యోగులకు సమాధానం ఇస్తూ వచ్చింది, అభ్యర్థులు కూడా ఓపిక పడుతూ వచ్చారు కానీ ఇప్పుడు గ్రూప్ 1 కి హైకోర్టు తీర్పు ద్వారా బ్రేకులు పడ్డాయి, ఇప్పట్లో గ్రూప్ 1 కొలిక్కి వచ్చే అవకాశం లేదని ఇకనైనా తమ నియామకాలు పూర్తి చేయాలని గ్రూపు 2 సెలెక్టెడ్ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు, గ్రూప్ 2 నోటిఫికేషన్ రాగానే ఎన్నో ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ బాధ్యతల నడుమ అప్పులు చేసి మరీ వేలకు వేలు హాస్టల్ ఫీజులు, కోచింగ్ ఫీజులు కట్టి, ప్రైవేట్ జాబ్స్ మానేసి, పెళ్లిలు వాయిదా వేసుకొని, ఇలా వ్యక్తిగతంగా ఎన్నో త్యాగాలు చేసి ఎంతో కష్టపడి పరీక్ష రాశామని, పరీక్ష నిర్వహించి ఇప్పటికీ 8 నెలలు గడిచాయని, పరీక్షలో మెరిట్ సాధించి, వెరిఫికేషన్ పూర్తయినప్పటికీ ఈ ఆలస్యం వల్ల తమ జీవితం ఇంకా అంధకారం లోనే ఉందని, భవిష్యత్తుపై ఆశలు ఇంకా కలలు గానే ఉన్నాయని అభ్యర్థులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా గ్రూప్ 2 ఫైనల్ లిస్ట్ ప్రకటించి, నియామక పత్రాలు ఇవ్వాలని TGPSC అధికారులను వేడుకుంటున్నారు

గ్రూప్ 2 నోటిఫికేషన్ నాటి నుండి......

| | |
|---|---|
| 2022 నవంబర్ | గ్రూప్ 2 నోటిఫికేషన్ |
| 2023 ఆగస్టు. | పరీక్షా వాయిదా |
| 2023 నవంబర్. | రెండవ సారి పరీక్ష వాయిదా |
| 2024 ఆగస్టు. | మూడవ సారి పరీక్ష వాయిదా |
| 2024 డిసెంబర్. | గ్రూప్ 2 పరీక్ష నిర్వహించారు |
| 2025 మార్చ్. | GRL ప్రకటన |

గ్రూప్ 2 పూర్తయితేనే గ్రూప్ 3 ప్రక్రియ.....

గత 2024 నవంబర్లో పరీక్ష రాసిన గ్రూప్ 3 అభ్యర్థుల నియమాలు కూడా గ్రూప్ 2 మీదనే ఆధారపడి ఉన్నాయి, జూన్ నెలలోనే గ్రూప్ 3 మెరిట్ లిస్ట్ ప్రకటించినప్పటికీ, గ్రూప్ 2 నియామకాలు పూర్తి చేయకుండా గ్రూప్ 3 వెరిఫికేషన్ పూర్తి చేస్తే నిరుద్యోగులు నష్టపోతారని TGPSC సర్టిఫికెట్ వెరిఫికేషన్ వాయిదా వేసింది. దీంతో గ్రూప్ 3 పరీక్ష రాసిన అభ్యర్థులు కూడా త్వరగా గ్రూప్2 నియామకాలు పూర్తి చేసి తమ నియామక ప్రక్రియ పైన దృష్టి పెట్టాలని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

# గ్రామాల్లో విచ్చల విడిగా బెల్ట్ షాప్ ల టెండర్లు,

చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ

అభివృద్ధి పేరిట అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న విడిసిలు

ప్రభుత్వ వైన్ షాప్ ఉన్న దగ్గర బెల్ట్ షాపుకి టెండరు,ప్రభుత్వ ఆదాయానికి గండి.




మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 15, మండలం లోని చాలా గ్రామాల్లో అభివృద్ధి కమిటీ ల పేరుతో మరో ప్రభుత్వం నడిపిస్తున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు కుల సంఘానికి ఒకరు చొప్పున అందరికీ సమానమైన ప్రాదాన్యత కల్పిస్తామని ఏర్పడ్డ ఈ కమిటీలు , అలా జరగక పోగా పెత్తందార్లే ఈ కమిటీల్లో పెత్తనం చెలాయిస్తు న్నారని ప్రజలు అనుకుంటున్నారు. ఎవరైనా ఏదైనా అడిగితే కమిటీల్లో ఉన్న పెద్ద మనిషితో , మీ కులం మనిషి ఇలా అన్నాడు వాడిని అరికట్టండి లేకపోతే మీ కులం వారిని బహిష్కరిస్తాం అని వారిలో వారికే అంతర్గతంగా గొడవలు పెట్టిన గ్రామాలెన్నో ,, అలా బహిష్కరించిన గ్రామాలు కూడా ఎన్నో ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు ..మండలం లోని కొన్ని గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైన్ షాప్ లు ఉండగా బెల్ట్ షాప్ లకు బహిరంగంగా వేలం నిర్వహించడం జరుగుతుంది ప్రభుత్వ లైసెన్స్ షాప్ ల్లో కొంతలో కొంత గ్యారంటీ ఉంటుంది .వేలం పాట పాడుకున్న వ్యక్తుల దగ్గర కల్తీ జరిగి ప్రాణ నష్టం జరిగితే ఎవరు బాధ్యులు ప్రభుత్వమా ? గ్రామ విడిసి నా? అని ప్రజల నుండి డిమాండ్ వ్యక్తమవుతుంది ఇంకొన్ని గ్రామాల్లో ఐతే మటన్,చికెన్ షాప్ ల దగ్గర ,కూల్ డ్రింక్స్ అమ్ముకునే వాళ్ళ దగ్గర,పది పైసల లాభంతో పెట్రోల్, డీజిల్ అమ్ముకునే వాళ్ళదగ్గర కూడా టెండర్ల పేరుతో వసూలు చేస్తున్నారని కొంచెం ఎదురు తిరిగితే వారి దగ్గర ఎవరు ఏమి కొనవద్దు అని ఊరి మైక్ లో చాటింపు వేసిన సందర్భాలు కోకొల్లలు. కొందరైతే వీడీసీలను అడ్డం పెట్టుకొని రాజకీయంగా పెత్తనం సాగిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు . బెల్ట్ షాప్ ల టెండర్ల ద్వారా వచ్చిన డబ్బులు గ్రామ అభివృద్ధి కి వాడతాం అంటున్నారు మంచిదే కానీ వేలం పాట పాడుకున్న వ్యక్తులు ఎక్కువ లాభాపేక్షతోని తెచ్చిన అదే సీసా అమ్ముతాడని ,కల్తీ కలపడని గ్యారంటీ ఎవరు ఇస్తారు? ఎవరికైనా ఏదైనా జరిగితే నష్ట పరిహారం ఎవరిస్తారు .వేలం నిర్వహించిన విడిసి వారిస్తారా లేక వేలం పాడుకున్న వ్యక్తులు భరిస్తారా లేక వేలం జరుగుతున్న నిలువరించకపోయిన ప్రభుత్వ సంస్థలైన ఎక్సైజ్,పోలీసు అధికారులు భరిస్తారా అని ప్రజలు అడుగుతున్నారు గ్రామాల్లో బెల్ట్ షాప్ లను పూర్తిగా నిర్మూలిస్తాం అని చెప్పుకుంటున్న ఈ ప్రజా ప్రభుత్వం ఎందుకు ఆ దిశగా అడుగులు వేయడం లేదని సామాన్యులు వాపోతున్నారు . గుడికి , బడికి డబ్బులు సరిపోవడం లేదని అందుకే బెల్ట్ షాప్ లకు టెండర్లు వేసి , వచ్చిన డబ్బులతో అభివృద్ధి కార్య క్రమాలు చేస్తామనేది మీ సమాధానమైతే , మేము ఇంకా ఎక్కువ డబ్బులిస్తాం ఇంకేమైనా దందాలు చేసుకుంటాం వారికి కూడా విడిసి లు టెండర్లు నిర్వహించాలని అనే వారికి కూడా సమాధానం ఎవరు చెప్తారో చెప్పాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు

# మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి జీవో నెంబర్ 51 ని సవరించాలి

గ్రామపంచాయి కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలి.

పాలడుగు సుధాకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



సమావేశంలో మాట్లాడుతున్న పాలడుగు సుధాకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తెలంగాణ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ ) ఆదిలాబాద్ జిల్లా 4వ మహాసభలు స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు .మహాసభలకు ముఖ్యతిథిగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ.... ,మల్టీపర్పస్ విధానంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికులకు ఉరితాడు బిగించింది అన్నారు జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులు సుమారుగా 800 మంది కార్మికులు పనిచేస్తున్నారు . వారి సమస్యల పైన మహాసభల్లో చర్చించడం జరిగింది మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి జీవో నంబర్ 51 సవరించాలి గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెలా 1వ తేది నాడు కార్మికుల ఖాతాల్లో వేతనాలు వెయ్యాలి. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి పెన్షన్ ఇన్సూరెన్సు సౌకర్యాలు కల్పించాలన్నారు కార్మికుల ఈ సమస్యలను పరిష్కారి చేసే దిశగా మహాసభల్లో తీర్మానం చేయడం జరిగింది జిల్లాలో కార్మికుల సమస్యల పైన పోరాడేందుకు నూతన జిల్లా కమిటీ ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దర్శనాల మల్లేష్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి ఆర్ ఇంద్రాజ్, బొజ్జ ఆశన్న, జిల్లా కోశాధికారి రవి ఉపాధ్యక్షులుగా ఆత్రం సోనేరావు, కిరణ్, అశోక్, సహాయ కార్యదర్శిలుగా అర్కా. వెంకట్రావు, వాగరావ్, తారూరి, గంగన్న జిల్లా కమిటీ సభ్యులుగా సుందర్ అంజయ్య సంతోష్ సాగర్ నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శి బొజ్జ ఆశన్న,అన్నమొల్ల కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు, లింగాల చిన్నన్న అగ్గిమల్ల స్వామి సహాయ కార్యదర్శి ఎస్ నవీన్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు ఆర్. సురేందర్, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దర్శనాల నాగేష్,గ్రామపంచాయతీ నాయకులు. వెంకట్రావు,కిరణ్ సుందర్, సోనేరావు, ప్రభు, దశరథ్,శంకర్,ప్రమోద్, సంతోష్,రవి అశోక్, రమేష్, హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి హిందీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం .

## హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులే....





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రాష్ట్ర భాష హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకొని 16న మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం ఆదిలాబాద్ లో జరిగే హిందీ పర్వ్- 2025 కార్యక్రమంలో హిందీ భాష ప్రేమికులు, హిందీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులే పిలుపునిచ్చారు. సోమవారం ఆయన హిందీ భాష సేవాసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ ద్రోణాలే లతో కలిసి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ ,జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకాశవాణి కేంద్ర డైరెక్టర్ రామేశ్వర్ లను వారి వారి కార్యాలయాల్లో కలిసి పోస్టర్లను విడుదల చేయించి కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. దానికి స్పందించిన రాజకీయ నేతలు, జిల్లా అధికారులు జాతీయ భాష భాష సేవ కై హిందీ భాష సేవా సమితి సభ్యులు కంకణ బద్ధులై గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని జాతీయ భాష హిందీ సేవ చేయడం అందరి కర్తవ్యమని ,తప్పకుండా కార్యక్రమానికి హాజరవుతారని తెలిపినట్లు అన్నారు. కాగా ఉదయం 10:30 గంటల నుండి విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం , ఉపన్యాస, పాటల, నృత్య పోటీలు ఉంటాయని దాదాపు 50 పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు హిందీ ఉపాధ్యాయులు హాజరవుతున్నారని సుకుమార్ పెట్కులే తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరయ్యే హిందీ ఉపాధ్యాయులందరికీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటీడీఏ పీవో ఆదిలాబాద్ విద్యాశాఖ అధికారిని కుశుబు గుప్తా లు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12 గంటల నుండి ఒంటిగంట మధ్యలో హిందీ భాష సేవా సమితి కార్యవర్గ కాల పరిమితి రెండు సంవత్సరాలు ముగిసినందున నూతన కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాంస్కృతిక, భాషా సాహితి కార్యక్రమాలు ఉంటాయని హిందీ సాహితీవేత్తలను, హిందీ ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పండరినాథ్ ఏ. చంద్రశేఖర్, అశోక్, కే. ప్రథమ్ కానిందే అశోక్ పి .మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎన్ ఎస్ విద్యార్థుల ఇంటింటి సర్వే

తంగళ్ళపల్లి : అమృత్ తెలంగాణ: తంగళ్లపల్లి మండలం కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్వెల్ఫేర్ మహిళ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలు, విద్యా స్థాయిలు, జీవనోపాధి, ఆరోగ్య పరిస్థితులు, ప్రభుత్వ పథకాల లబ్దిదారుల వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వాణిశ్రీ మాట్లాడుతూ ఇలాంటి సర్వేలు వాలంటీర్లలో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా వాలంటీర్ల చొరవను గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

